




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, నవంబరు 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# దేవుడా..మరో ఘోరం

**9 మంది భక్తులు మృతి** | **20 మందికి పైగా గాయాలు**

మొన్న తిరుపతి.. నిన్న సింహాచలం.. నేడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయం



- ముగ్గురి పరిస్థితి విషమం.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఘోరం
- ఆలయానికి పోటెత్తిన భక్తులు.. ఒక్క పోలీసునూ బందోబస్తుకు పంపని వైనం
- పై అంతస్తులో కొలువైన స్వామి దర్శనం కోసం వెళ్లి వచ్చేందుకు ఒకేదారి
- 20 మెట్లు ఉన్న మార్గంలో 11.45 సమయంలో తోపులాట
- ఓ వైపు వంగిపోయిన రెయిలింగ్.. పడిపోయిన భక్తులు
- అరుపులు, కేకలు, ఆర్తనాదాలతో ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి

శ్రీకాకుళం: మొన్న తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు.. నిన్న సింహాచలంలో గోడ కూలి ఏడుగురు.. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలుయంలో శనివారం తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కార్తీక ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు జాగ్రుత్తలు తీసుకోకుపోవడమే ఘటనకు ప్రధాన కారణం అని స్పష్టమువుతోంది. ఉత్తరాంధ్ర చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఈ ఆలయానికి కార్తీక ఏకాదశి రోజున వేలాదిగా భక్తులు వస్తారని తెలిసి కూడా బందోబస్తు ఇవ్వలేదు. ఆలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మెట్లెక్కి పై అంతస్తుకు వెళ్తే అక్కడ వేంకటేశ్వరస్వామి దర్శనమిస్తారు. ఈ క్రమంలో దర్శనానికి వెళ్లే వారు.. దర్శనం చేసుకుని బయటకు వచ్చే వాళ్లతో ప్రవేశ మార్గం (రాకపోకలకు ఒకే మెట్ల మార్గం) కిక్కిరిసింది. భక్తుల రద్దీని

- మిగతా 2వ పేజీలో



## కేటీఆర్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలి

- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం
- ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్
- ప్రజలతో అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు వెల్లడించిన మంత్రి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

2లో

## నిర్బంధాన్ని ఒప్పుకోం

- ఆసియా పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛా నౌకాయానం ఉండాలి
- ప్రాంతీయ భద్రతకు ఈ ప్రాంత దేశాలన్నీ కలిసి పని చేయాలి
- ఏషియాన్ రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్‌సింగ్






2లో

## కాశీబుగ్గలోని తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసింది..

- కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం..
- మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా..
- 9 మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను: డిప్యూటీ సీఎం పవన్

2లో



## కాశీ బుగ్గలో పెను విషాదం...

- రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం: మంత్రి నారా లోకేశ్
- కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట, 9 మంది మృతి
- అంచనాలకు మించి భక్తులు తరలిరావడమే ప్రమాదానికి కారణం
- క్షతగాత్రులను పరామర్శించి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు



## ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు..

# నేను ఫ్రీ బర్డ్‌ని

- కరీంనగర్‌లో జాగృతి జనం బాట పాదయాత్రకు ప్రజల విశేష స్పందన
- రైతులు, విద్య, వైద్యం, మైనారిటీల సమస్యలపై ప్రభుత్వాన్ని ఆక్షేపించిన కవిత
- పర్యావరణ పరిరక్షణ, సామాజిక తెలంగాణ కోసం జాగృతి కట్టుబడి ఉందని హామీ

2లో

### అభివృద్ధి – సంక్షేమమే లక్ష్యం..

# ఫేక్ రాజకీయాలకు చెక్..!



2లో

- శ్రీ సత్యసాయి జిల్లాలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..
- పారదర్శక పాలన, పెట్టుబడుల ఆకర్షణ ద్వారా..
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యం, ఫేక్ రాజకీయాలకు చెక్ పెడతామని కీలక వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..

## నక్సలిజం త్వరలోనే అంతం

- మావోయిస్టుల సిద్ధాంతంతో అధోగతే
- వారు లొంగిపోతుండటం శుభపరిణామం
- రాజ్యాంగాన్ని స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తుండటం హర్షణీయం
- ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనం ప్రారంభం





## అభివృద్ధి కావాలా? అరాచకం కావాలా?

- బిహార్ ప్రజలే తేల్చుకోవాలి
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు



## ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

- ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు పెద్దపీట: సీఎం రేవంత్
- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశాం
- ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం
- జూబ్లీహిల్స్ రోడ్ షో కార్నర్ మీటింగ్‌లలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో రోడ్ షో నిర్వహించి కార్నర్ మీటింగ్‌లలో ప్రజలనుద్దేశంచి ఆయన ప్రసంగించారు. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే సీతక్క, కొండా సురేఖలకు మంత్రి పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. శిల్పారామం దగ్గర మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్టాల్స్ ఇచ్చామన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే దాన్ని రద్దు చేయాలని మాట్లాడటం బీఆర్ఎస్ బద్ధిని తెలియజేస్తోందని విమర్శించారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు పంపిన కేటీఆర్.. జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేస్తున్న ఆ పార్టీ అభ్యర్థి సునీతమ్మను మంచిగా

# దళితుల ఆత్మగౌరవ మహా సభ" కు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్,ఎం జె ఎఫ్, నాయకులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 01 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ "పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితుల ఆత్మగౌరవ మహా సభ" కు తరలి వెళ్లిన చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్,మండల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం,సుమోటో కేసుగా తీసుకోకపోవడం అంటే దళితులపై జరిగే దాడులను ఆమోదించడమే ఆత్మగౌరవానికి మించింది ఏది లేదు అగ్రకుల అహంకారంతో కుట్రపూరితంగా దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులపై దళితుల నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా తెలియజేద్దాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి,మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్,మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్ర శంకర్,ఎర్ర గౌతం,చీమకండ్ల శ్రీనివాస్,మాదిగ జర్నలిస్టుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉదరి శ్యామ్,మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు బోదుల లింగస్వామి, బోదుల గణేష్, తదితరులు పాల్గొన్నారు..

# స్కాలర్షిప్ ఫీజురీయింబర్స్ మెంట్ విడుదలకై ఎస్ఎఫ్ఐ భిక్షాటన

### స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్




దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని పట్టణంలో భిక్షాటన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 8 150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి ప్రజాపాలనంటూనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యార్థులుఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్ ,మెమోలు ఇవ్వడానికే ఫీజు కడితేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ విద్యార్థులను నిబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విపరీతమైన వర్షాలతో పంటలు చేతికి రాక ఒకపక్క రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే పుండు మీద కారం చల్లినట్టు ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువులు ముందుకు పోవడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు నవంబర్ 3 నుంచి కళాశాలలో నిరవధికంగా బంద్ చేస్తామంటూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని దీనివల్ల పేద మధ్యతరగతి చదువుల పైన భారంపడే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యావస్థను నిర్వీర్యం చేస్తూ కనీసం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల పై జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలకు విద్యార్థిలో సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి,నేతళ్ళ జయరాం,బోనుగుంట్ల రాజేష్,రవి, మునేష్ పి. రాము,పి.నితిన్,షేక్ సోహిల్,ఏటేలా అనిల్,సిహెచ్,చరణ్, కుంటి గుర్ల మహేష్,పగడాల లక్ష్మణ్, అర్జున్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో 8500కోట్ల స్కాలర్షిప్స్ చెల్లించాలని ధర్నా




దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ : ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నగరంలో ఉన్నటువంటి పలు కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ మరియు బస్టాండ్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమ సుందర్, పగిళ్ల విక్రం, ముడియ శంకర్, ఐత రాజు కొండల్, భూష రాజు రాకేష్, అరవింద, చందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# దాతత్వం చాటుకున్న హనుమాన్ యూత్ సభ్యులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 01 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు పెడకంటి వెంకటేశం మృతి చెందరు. విషయం తెలిసిన కాలనీవాసులు వారి కుటుంబ సభ్యులకు అండగా హనుమాన్ యూత్ సభ్యులు 30000/- ఆర్థిక సాయం పెడగంటి వెంకటేశం కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ సభ్యులు చప్పిడి హరీష్ రెడ్డి,పొన్నాల శివ,చప్పిడి శ్రీనాథ్ రెడ్డి,పబ్బు వినోద్ కుమార్,గుంకల మహేష్ యాదవ్, శంభు ప్రశాంత్,వజ్రాల ప్రవీణ్,ఎండీ యూసఫ్,ఈ మురళి,కె శ్రీకాంత్,రాజు,పి కొండల్ రెడ్డి, కె శివ,టీ సూర్య,బి గోపి,అఖిల్, సత్యనారాయణ, s రాజు, సోనూ నాయక్, S. శివ రెడ్డి, తడక అమర్, పిల్లలమరి చంద్రమౌళి,కె మధు, శ్రీశైలం,శ్రీకాంత్, యోగి,బి రాజు, నరేష్ యాదవ్,పి సాయి కుమార్, తదితరులు పాల్గొనారు.



# మానవత్వం చాటుకున్న తెలంగాణ బిక్షం

**సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 01( వార్త మిర్రర్): కోహెడ గ్రామానికి చెందిన సాయి కుమార్ అనే వ్యక్తి పొరపాటున తన ఐ ఫోనును అంబేద్కర్ చౌరస్తా వద్ద పోగొట్టుకోవడం జరిగినది. ఈ విషయాన్ని గమనించిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం జాగ్రత్తపరచడం జరిగినది. ఫోన్ పోగొట్టుకున్న సదరు వ్యక్తి తిరిగి అంబేద్కర్ చౌరస్తా వద్ద వెతుకులాడుతుండగా ఈ విషయాన్ని గమనించిన తెలంగాణ బిక్షం మానవతా దృక్పథంతో తన ఫోనును అందజేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో బాకారం నాగరాజు దూసరి వెంకటేష్ గౌడ్ విడమ్ సాయి కిషోర్ నేత కట్ట లింగస్వామి అచ్చిని ప్రవీణ్ కుమార్ చిలువేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.**



## ముందస్తు వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1 : ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధికి, వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, వాసం ప్రసాద్, కాటిపెల్లి రాంరెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మ కంటి నవీన్, పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, ప్రణయ్, గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## వైజాగ్ కాలనీలో శిశువిక్రయాలపై అవగాహన

నేరేడు గోమ్ము నవంబర్ 01 వార్త మిర్రర్ : శిశు విక్రయాలు జరిపితే తీవ్రమైన నేరమని ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని వైజాగ్ కాలనీ అంగన్వాడి ఐసిడిఎస్ టీచర్ సువార్త అన్నారు. శనివారం నాడు నేరేడు గోమ్ము మండలం వైజాగ్ కాలనీలో శిశువిక్రయాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని అలాంటి ప్రోత్సహించిన విక్రయించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఆడపిల్లల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తుందని పథకాలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని వారి లక్ష్యం దిశగా వారికి ఉన్నత స్థానాన్ని కల్పిం చాలని లింగ వివక్షత చూపకుండా పుట్టిన ప్రతి బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామస్తులు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల తోట సాగు డ్రిప్ సేద్యానికి 90 శాతం సబ్సిడీ

మిర్యాలగూడ నవంబర్ 1:- (వార్త మిర్రర్) : పండ్లతోటల సాగుకు డ్రిప్ సేద్యానికి 90 శాతం సబ్సిడీ ఉద్యానవన శాఖ ఇవ్వనున్నట్టు ఆ శాఖ డివిజన్ అధికారి నసీమామెహరిన్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని నందిపాడు విత్తనాభివృద్ధి సంస్థ క్షేత్రం, ఐలాపురం గ్రామాల్లో నిమ్మ తోట సాగుకు దరఖాస్తు చేసుకున్న వారి భూములను సాగుకు అనుకూలంగా ఉన్నావా లేవా అని పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ నందిపాడు ఫారంలోని 2ఎకరాలలో, ఐలపురం గ్రామంలో గాదె వాగ్దేవి 6ఎకరాలలో నిమ్మతోట వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని ఆయా క్షేత్రల్లో భూముల సారం, నీటి లభ్యత పరిశీలించామన్నారు. పెట్లూరు మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని కోరామన్నారు. ఎరువులు వాడే విధానం, మొక్కలు నాటే పద్ధతి రైతుకు వివరించామన్నారు. నందిపాడు సీడ్ ఫారంలో 20 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించ్చానని సలహాలు, సూచనలు చేశామన్నారు.అంతర పంటలు సాగు చేసుకోవాలని సలహా ఇచ్చినట్టు తెలిపారు.

## దేవరకొండ లో వాహనాల వేలం



దేవరకొండ నవంబర్ 01 వార్త మిర్రర్ : దేవరకొండలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వేలం నిర్వహించనుంది. లినవంబర్ 03, 2025లిన అసిస్టెంట్ ఎక్సైజ్ ఎస్పీ సమక్షంలో నల్గొండ దేవరకొండ ప్రాంగణంలో వేలం జరగనుంది. ఆసక్తిగల బిడ్డర్లు 03.11.2025న ఉదయం 10:00 గంటలకు దేవరకొండలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలకు రూ. 10,000/- మరియు నాలుగు చక్రాల వాహనాలకు రూ. 30,000/- సెక్యూరిటీ డిపాజిట్‌తో తమ పేర్లను నమోదు చేసుకోవాలి లేదా నమోదు చేసుకోవాలి. సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని అదే రోజు విఫలమైన బిడ్డర్‌కు తిరిగి చెల్లిస్తారు. ఆసక్తిగల బిడ్డర్లు అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని మరియు నియమించబడిన వేదిక మరియు సమయంలో వేలం ప్రక్రియలో పాల్గొనాలని అభ్యర్థించారు. వాహనాల జాబితా, నిబంధనలు మరియు షరతులు మరియు రిజిస్ట్రేషన్ ప్రక్రియతో సహా వేలం గురించి మరిన్ని వివరాల కోసం, దయచేసి దేవరకొండలోని నిషేధ ప్రొబ్యూషన్ ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించండి.



# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో శనివారం తో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ ముగిసింది. పది రోజుల ఈ ఉత్సవ్ లో దాదాపుగా 80 చేనేత హస్తకళా ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది.శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీమతి తనుశ్రీ తన ప్రదర్శనలో మహాకాళి కీర్తన, శివ కీర్తన, శ్రీ రామచంద్ర భజన ఎంతగానో అలరించాయి. మహారాష్ట్ర పూణే నుండి విచ్చేసిన ప్రముఖ కథక్ నాట్య గురువు శ్రీమతి నీలిమ దేష్పాండే శిష్య బృందం మహాశివశంభో, దక్షయజ్ఞ, శివ శివద్రుపద్, శివ తాండవ, సుందర్ గోపాలం, వంశీలీల, రుక్మిణీనాయక, నారాయణ్ స్తోత్ర అంశాలను సమృద్ధి, సృష్టి, తన్మయీ, రుద్రాణి, అనిత, మృణ్మయీ, గాయత్రీ, యోగేంద్ర లు ప్రదర్శించి మెప్పించారు.



## ఎమ్మెల్యే సహకారంతో పుల్లెంల

## స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు,వీధి దీపాలు ఏర్పాటు

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి చండూర్ మండలం పుల్లెంల గ్రామంలో స్మశానవాటికలో విద్యుత్తు స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడంతో గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారికి రాత్రివేళ సమయంలో దహన సంస్కారాలు నిర్వహించడం ఎంతో కష్టంగా మారిందని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు ఏర్పాటు చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ సీత యాదయ్య,మాజీ గ్రామశాఖ ఇరిగి వెంకన్న,వార్డు మెంబర్ ఇరిగి బుచ్చయ్య,కాంగ్రెస్ నాయకులు ముక్కముల వెంకన్న ,రసాల వెంకన్న,పాలకూరి బిక్షమయ్య, సీత మల్లయ్య, కనెగోని శంకర్, గంట సాయి సాగర్, పంచాయతీ కార్యదర్శి ప్రభువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పలు వివాహాది శుభకార్యాల్లో పాల్గొన్న

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలంలోని పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పగిడిపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్- విజయలక్ష్మి ల కుమారుడు బాల మహేష్ యాదవ్ - భార్గవిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తాజ్ పూర్ గ్రామవాసి గంజి నరసింహ- అనురాధ గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామానికి చెందిన దేవుని బాలయ్య గారి నూతన గృహప్రవేశం లో పాల్గొని దేవతామూర్తుల చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఈ పలు శుభ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కల్వకుర్తి ఎమ్మెల్యే

## - కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాలన్నదే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు శనివారం స్థానికంగా ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోంది. ఈ ఎన్నికలో నవీన్ యాదవ్ ని గెలిపించడం ద్వారా ప్రజలు అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి," అని పిలుపునిచ్చారు.నవీన్ యాదవ్ గెలవడం కాంగ్రెస్ ను బలపరచడమే కాకుండా తెలంగాణ అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది నిరంతర విద్యార్థిగా ఉండాలి అధ్యయనాన్ని పెంచుకోవాలి - గంట విద్యాసాగర్ రెడ్డి

### న్యాయ విజ్ఞాన సదస్సును ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి బార్ అసోసియేషన్, ఆలిఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సును ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు న్యాయవాది నిరంతర విద్యార్థిగా ఉంటూ అధ్యయనాన్ని పెంచుకోవాలని ప్రముఖ న్యాయవాది న్యాయవాది గంట విద్యాసాగర్ రెడ్డి పిలుపునిచ్చారు భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ మరియు 2023లో వచ్చిన భారతీయ సాక్ష్య అభినయం ( బి ఎస్ ఏ ) కొత్త చట్ట సవరణ మార్పులపై సెక్షన్లపై మరణ వాంగ్మూలం, మర్డర్ ,రేప్ కేసు,లలో పోలీస్ యంత్రాంగం నేరస్థులపై తప్పుడు కేసులను ఎల అభియోగ మోపుతున్నారో క్లుప్తంగా వివరించడం జరిగింది.ఓరల్,ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్ రాతపూర్వక ఎవిడెన్స్ లపై క్లుప్తంగా వివరించడం జరిగింది,లపై క్లాసును బోధించిన సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి లో నిరంతరం నేర్చుకుని తమ ప్రతిభను చాటాలని ఆయన అన్నారు ప్రతినిత్యం అవరోధాలను అధిగమించాలని ఆ విధంగా అధ్యయనంతో ముందుకు సాగాలని ఆయన కోరారు ఆలిఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా బోల్లెపల్లి కుమార్ వహించారు. ఐలు రాష్ట్ర కోశాధికారి వేణుగోపాలరావు, ఐ లు రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క దువ సోమయ్య, గోధ



వెంకటేశ్వర్లు ఎండి నేహాల్ బొడ్డు కిషన్, చేగురి ఐలయ్య జిట్టా భాస్కర్ రెడ్డి,సిహెచ్ సిద్ధిరాములు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ వెంకటేష్, పల్లె రాంరెడ్డి పిడుగు ఐలయ్య ఆకుల మల్లేశం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం..

### యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యుల ఇంటింటి ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , వారి టీం సభ్యులు రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్మిక్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ దృష్టికోణం గురించి వివరించారు.ఈ ప్రచారంలో భాగంగా, మహిళల కోసం ఉచిత బస్ ప్రయాణం, పబ్లిక్ హెల్త్ సదుపాయాల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు, బీదలకు గృహ సదుపాయాలు వంటి ముఖ్య పథకాలను ప్రజలకు తెలియజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ , ఆయన బృందం ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజా సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల అంకితభావం, పారదర్శక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా హస్తం గుర్తు కి ఓటు వేయాలని ఇంటికి ఇంటికి ప్రచారం చేసారు. ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని మరోసారి వ్యక్తపరిచారు.



ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల విశ్వాసం మరియు కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణకు ప్రతిబింబంగా నిలిచింది, తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ దిశగా ప్రజల మద్దతు మరింత బలపడింది అని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు..

### రైతుల సహాయార్థం లక్షా పదహారు రూపాయల నిధుల సేకరణ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణం లో విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వాతావరణ%శీ% లో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, డా. వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు కలిసి మహోన్నతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా 1,00,116 రూపాయలు సేకరించారు.నిధుల సేకరణ: త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు: ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి ఆయన ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ హితమైన వేడుక!ప్రస్తుతం అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్‌ను కోసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా.వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా యజ్ఞంలో విద్యార్థులు,



ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థిక సాయం

### - కడ్తాల్ మాజీ జడ్పీటీసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లమ్మ శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటీసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ"5000 రూపాయల ఆర్థిక సహాయం అందించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ రూ "5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఎక్కువయి పల్లి బి ఆర్ ఎస్ నాయకులు రూ" 5000 అందించారు.అలాగే కడ్తాల్ మండల కేంద్రానికి బీఆర్ఎస్ నాయకులు పోతుగళ్ళ మహేష్ శుక్రవారం హార్ట్ ఎటాక్ తో మరణించారు. మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా రూ " 5000 రూపాయలు ఆర్థిక సాయం



అందించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వీరయ్య సేవ్య నాయక్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ సర్పంచ్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు నాయకులు బిక్షపతి పాండు మహేష్ కిష్టయ్య రాకేష్ రాజేష్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలపై ఉన్న విద్యార్థులపై లేదు

### పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నిరసన

మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చెప్పులు కుడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ కుర్ర సైదా నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదన్నారు. స్వయంగా రాష్ట్ర సిఎం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నత చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు. ఉపఎన్నికపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులపైన ఎందుకు లేదు, స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు. దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు, గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులుగా ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం




వహిస్తున్నారు. జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా పని చేయాలని లేనియెడల 4న మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ, సిపాయి, సాయి, రాకేష్, దేవా, సంజయ్, హనుమాన్ పాల్గొన్నారు.



## హెూప్ ఫౌండేషన్ సేవలు అమోఘం..సినీ నటి రోహిణి....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ సేవలు అమోఘమని సిని నటి రోహిణి తెలిపారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయం నిర్మాణం కోసం రూ 50,000 చెక్ తో పాటు విద్యార్థిని చదువు నిమిత్తం రూ 10 వేల రూపాయలు చెక్ లను నటి రోహిణి చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ హెూప్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతి శనివారం వేలాది మందికి భోజనాలు అందచేయడం పట్ల చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యురాలు అపర్ణ తో బాక్సర్ గిరి, సుధాకర్, వర్ధన్ పాల్గొన్నారు.

## గ్రూప్ -1 విజేతకు సన్మానం




మిర్యాలగూడ , నవంబర్ 1:- (వార్త మిర్రర్) ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన టిఎస్పిఎస్సీ ప్రకటించిన గ్రూప్ -1 ఫలితాలలో స్థానిక హౌసింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ హైస్కూలుకు చెందిన పూర్వ విద్యార్థి కుమారి కొండిపర్తి సత్యవేదను రాష్ట్ర స్థాయిలో 269 వ ర్యాంక్ సాధించి, వనపర్తి జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ అయిన సందర్భంగా స్కూల్ ఆవరణలో శనివారం అభినందించారు. టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్రెడ్డి, ట్రస్మ టౌన్ ప్రెసిడెంట్ శ్రీపతి శ్రీనివాస్, విజేత తల్లి దండ్రులు కృష్ణమాచారి, శ్రీదేవి . పిల్లలు చిన్నతనం నుండే ఒక లక్ష్యం తో చదివితే, తప్పకుండా విజయం సాధిస్తారని ఎంఇఓ పేర్కొన్నారు. మిర్యాలగూడ అమ్మాయికి ఈ స్థాయి రావటం చాలా సంతోషంగానూ, గర్వంగానూ ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ పాఠశాలలో సత్యవేద నర్సరీ నుండి టెన్త్ వరకు చదివిందని చాలా చురుకుగా ఉండేదన్నారు. చిన్నతనం నుండి పట్టువదలకుండా అన్ని సబ్జెక్ట్ లలో బాగా చదివి, తరగతిలో, స్కూలులో తన తోటి విద్యార్థులకు ఒక ఆదర్శంగా, ప్రేరణగా ఉండేది, మంచి క్రమ శిక్షణతో అందరి టీచర్స్ తో మెలిగేదన్నారు. జీవితంలో ఉన్నత స్థాయిను అందుకోవాలంటే తపన చిన్న తనం నుండి ఆమెలో కనిపెట్టి, ఆ దిశగా ఆమెను తరచూ ప్రోత్సహిస్తుండే యాజమాన్యం, బోధనా సిబ్బంది. సివిల్ సర్వీస్ లో విజయం సాధించాలని తన ప్రయత్నం ను కొనసాగిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ట్రస్మ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, దానికి అనుగుణంగా యాజమాన్యం, ఫ్యాకల్టీ కూడా పలు ప్రణాళికలతో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని ఇందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఇంతటి ఘన విజయాన్ని సాధించి మిర్యాలగూడ పట్టణానికి స్కూలుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చినందుకు ఆమెను మనసారా అభినందిస్తూ ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్య వేద ప్రసంగిస్తూ తనకు చిన్నతరగతుల నుండి స్కూలులో మంచి సహకారం అందిందని, ప్రిన్సిపాల్, ఇతర టీచింగ్ సిబ్బంది కూడా తనను ఎంతగానో ప్రోత్సహించే వారన్నారు. తదనంతరం విజేతను శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెకె.జీస్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఐఐటీ హెడ్ ఎరగాని ప్రసాద్, టీచింగ్ సిబ్బంది విజేతను అభినందించారు.



## ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ కూల్చేసిన హైడ్రా.....

మియాపూర్ వార్త మిర్రర్ :

మియాపూర్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఐదు అంతస్తుల భారీ భవనాన్ని అధికారులు నేలమట్టం చేశారు.హెచ్ఎండీఏ కు చెందిన భూముల ఆక్రమణల పై హైడ్రా చర్యలు చేపట్టింది. మియాపూర్ సర్వేనెంబర్ 100లో భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాల కూల్చివేత కార్యక్రమాన్ని హైడ్రా శనివారం కొనసాగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను విచారించిన హైడ్రా హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి ఈ భూములను ఆక్రమించినట్లుగా గుర్తించింది. సర్వే నెంబర్ ను మార్చి ఆక్రమిత భూముల్లో భారీగా భవనాలు, అపార్టమెంట్లను నిర్మించారని విచారణలో తేలింది.దీంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలను హైడ్రా చేపట్టింది. మియాపూర్, చందానగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, స్థలాలు, పార్కుల ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టిందని హైడ్రా అధికారులు వెల్లడించారు.

# ప్రభుత్వ పరంగా పిల్లలదత్తత సులభం

### ఐసీడీఎస్ పిఓ రేఖల మమత



మిర్యాలగూడ, నవంబర్ 1:-

(వార్త మిర్రర్) ప్రభుత్వ పరంగా పిల్లల దత్తత చాల సులభమని, చట్టబద్దత ఉంటుందని మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. శుక్రవారం ప్రాజెక్ట్ పరిధి సీతారాంపురం సెక్టార్ లోని నందిపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ మీటింగ్లో సీడీపీఓ మమత పిల్లల దత్తత గురించి వివరించారు. ఇప్పుడు దత్తత అనేది ప్రభుత్వ పరంగా చాలా సులభమని, ప్రభుత్వమే చట్టబద్ధ దత్తత ఇస్తుందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్స్ తమ పరిధిలోని లబ్ధిదారులను ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు నిర్వహించి మొదటి సారి పాప ఉండి రెండవసారి, మూడవ సారి గర్భిణీలుగా ఉన్న వారి పిల్లలపైన నిరంతర పర్యవేక్షణలో ఉండి వారి పిల్లల పైన అవగాహన కలిగి ఉండాలని. అదేవిధంగా ప్రస్తుత అంగన్వాడీ కేంద్రం నుండి వేరే చోటుకి వెళ్లే గర్భిణీలను, వేరే దగ్గర రిజిస్ట్రేషన్ అయ్యే టీచర్ ద్వారా లబ్ధిదారుల పర్యవేక్షణ కలిగి ఉండాలని వివరించారు. అదేవిధంగా అక్రమ దత్తత, శిశువిక్రయాలు, లింగ నిర్ధారణ తదితర చర్యలు జరగకుండా అంగన్వాడీ టీచర్స్ వారి పరిధిలో అవగాహన కల్పించాలని, ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలకు ప్రభుత్వం చేపట్టిన ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. అదేవిధంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి వెంకన్న ప్రభుత్వం నుండి దత్తత అనేది ఎలా తీసుకోవాలనే వివరాలు టీచర్స్ కి వివరించి ప్రజలకు అవగాహన కల్పించమని వివరించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.పద్మ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ వి.రమణి3.బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత సెక్టార్ టీచర్స్ పాల్గొన్నారు.




## నేడు ఎల్లికట్ట గ్రామంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోఉచిత ఆరోగ్య శిబిరం(మొబైల్ హెల్త్ క్యాంప్)ఏర్పాటు చేయనున్నారు.ఈ క్యాంప్ లో.. ఉచితడాక్టర్ కన్సల్టేషన్లు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు,( డయాగ్నొస్టిక్ టెస్టులు) అందరికి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం... మొదలగు సేవలు అందించనున్నారు. ఈ అవకాశాన్ని గ్రామ, పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహిళా శక్తే బీఆర్ఎస్ బలం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### -మహిళలు సామాజిక - రాజకీయ రంగాల్లో వారి పాత్రపై చర్చ





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 : జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా సదస్సులో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు సభలో మహిళల భాగస్వామ్యం, సామాజిక%-%రాజకీయ రంగాల్లో వారి పాత్రపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వంచించి మహిళల్ని మోసం చేసిందని మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా నెరవేర్చారా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలి అంటే రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నాగారకుంట నవీన్ రెడ్డి తాండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పలువురు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## యూ డైస్ ప్లస్ పై శిక్షణ

మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మార్సీ భవనంలో యూ డైస్ ప్లస్ పై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి లావూరి బాలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాలలో సౌకర్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలు అప్డేట్ చేసి ఇవ్వాలన్నారు. అదేవిధంగా పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ బాలికల పట్ల తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈమధ్య వర్షాలు కురవడం వలన పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అన్ని కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు



## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు, పారిశుద్ధ్య పనులను చేపట్టిన మున్సిపల్ అధికారులు



మిర్యాలగూడ నవంబర్ 1:-( వార్త మిర్రర్) ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల గుంతలను పూడ్చే పనులను మునిసిపల్ అధికారులు చేపట్టారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని నార్కెట్ పల్లి - అద్దంకి బై పాస్ రోడ్డు పై జంక్షన్ వద్ద అదవిధంగా హనుమాన్ పేట ఫ్లై ఓవర్ ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు గుంతలను కంకర దస్టుతో పూడ్చే పనులను చేపట్టారు. ఫ్లై ఓవర్ ఇరు వైపులా ఉన్న సర్వీస్ రోడ్డు భారీ వర్షాలకు దెబ్బ తిని ఉన్నాయి. ప్రజలు, వాహనదారులు ఎప్పటి నుండో వర్షాలు వచ్చినప్పుడు గుంతల్లో నీరు నిల్చి ఉండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడటంతో ఇబ్బందులు పెరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో సమీక్షించిన అనంతరం మునిసిపల్ అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. అదేవిధంగా పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పర్చేందుకు మురుగు కాల్వల్లో మురుగు నీటి నిల్వలేకుండా చర్యలు చెప్పట్టారు. పనులను మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, సానిటరీ సిబ్బంది ఉన్నారు.



## పేదల సొంతింటి కలను నెరవేర్చుతాం: కిచ్చెన్న

### -ఎన్టీఆర్ నగర్ వాసులకు హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 : మహేశ్వరం నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పేదవాడికి ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం కల్పిస్తూ... అండగా నిలుస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. ప్రజాపాలనలో అందరికీ ఇడ్లు, రేషన్ కార్డులు, విద్య, ఆరోగ్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు కిచ్చెన్న.త్వరలోనే ఎన్టీఆర్ నగర్ వాసులకు డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేసి మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి గృహప్రవేశం చేయిస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

### రాయికల్ మండల బీజేపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మ దహనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

ప్రధాని నరేంద్ర మోడీపై, ఆపరేషన్ సిందూర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ మండల బీజేపీ శనివారం రోజున సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు ఆకుల మహేష్ మాట్లాడుతూ శుక్రవారం రోజున ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనవసరంగా భారతదేశ ప్రధాని మోడీ ని కించపరచడమే కాకుండా భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పైన తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేస్తూ త్రివిధ దళాలను కించపరుస్తూ మాట్లాడడం దేశ ప్రధానిని కించపరచడమే కాకుండా త్రివిధ దళాలను కూడా కించపరచినట్లె అని ముఖ్యమంత్రి హెూదాలో భారతదేశ ఆర్మీని అవమానించడం చాలా హేయమైన చర్యగా భావించి నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు. మళ్లీ ఇట్టి అనుచిత వ్యాఖ్యలను చేసిన యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని

భారత ప్రధాని త్రివిధ దళాల శక్తియుక్తుల తోటే ఈరోజు భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా మారిందని, అట్టి విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలని ఇతవు పలికారు.. దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు అసహ్యం అని, రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర్మ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల మహేష్,మండల ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి కునార భూమేష్ ఉపాధ్యక్షుడు వట్టిమల శ్రీనివాస్ సంకోజి మహేష్ మరియు శ్రీకాంత్ రెడ్డి దిండిగాల రాజేష్, కంటె భూమేష్, సామల్ల సతీష్, మహేష్ రవి కిరణ్ యువమోర్చా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భూపతిపూర్ ఆధ్వర్యంలో భూపతిపూర్, వడ్డే లింగాపూర్, బోర్నపల్లి, ధర్మాజీపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా అధ్యక్షులు ముత్యంరెడ్డి మాట్లాడితూ వరి ధాన్యము ధర గ్రేడు ఏ రూ 2389/-,సాధారణం రూ2369/- రైతులు ఇట్టి కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య,,డైరెక్టర్ లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మీ నారాయణ, పాల్త్య రమణ, కొసరి మహేష్,,ఏఈవో నరేష్, సెక్రెటరీ చంద్ర శేఖర్, రైతు సోదరులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### డా. బి.ప్రకాష్, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జరిగిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ ప్రకాష్, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని తెలిపారు. దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్, న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు తెలియజేశారు. అల్లీపూర్ గ్రామంలో సుమారు 220 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, నాగేందర్ రెడ్డి, శివ కుమార్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య , రైతులు రాజేష్ , ప్రవీణ్, కొప్పెల గంగారం, గణేష్ , చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు



## అల్లీపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ నాగార్జున శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అత్తినేని శంకర్, ఆర్ఐలు దేవదాస్, పద్మయ్య, ఏఈవో సతీష్, డైరెక్టర్స్ అత్తినేని రాజన్న, కొండపలుకుల రత్నాకర్ రావు, ఎంబారి వెంకటేష్, పుప్పాల రాజారెడ్డి, ఓరుగంటి రాజలింగం, బొజ్జ దేవేందర్ రావు, సీఈఓ కొల్లూరి రాకేష్, నాయకులు మోర వెంకటేష్, మొకీదు, సాగర్ రావు, పోతు శ్రీనివాస్, నారాయణ, రాకేష్, కమలాకర్, రైతులు పాల్గున్నారు.



## ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం, ఫీల్డ్ డే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 1ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తన కార్యక్రమం" లో భాగంగా వరి (జాతి జేజీఎల్ -24423) పై ఫీల్డ్ డే కార్యక్రమం జగిత్యాల జిల్లా సారంగాపూర్ గ్రామంలో రైతు శ్రీ తిరుపతి రెడ్డి పొలంలో నిర్వహించబడింది. పంట ప్రస్తుతం జీవరసాయన పరిపక్వ దశలో ఉంది. పంట కాలంలో ఎదురైన రోగములు, పురుగుల ఉనికి, అలాగే అంచనా దిగుబడి గురించి రైతు అభిప్రాయాలు నమోదు చేయబడినవి. ఈ కార్యక్రమంలో రార్స్, జగిత్యాల శాస్త్రవేత్తలు డా. పి. స్పందన భట్, డా.మాధుకర్, డా. ఎన్. సాయినాథ్, శ్రీ కె. రామకృష్ణ, వేముల వెంకటేశ్ (ఏఈవో %-%సారంగాపూర్) మరియు గ్రామానికి చెందిన 12మంది రైతులు పాల్గొన్నారు.

# అక్కల వర్షాలకు పంట నష్టపోయిన వరి పత్తి రైతులకు ఎకరం వరికి 30000 పత్తికి 40000 చెల్లించాలి..

### తడసి మొలికెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ గారు డిమాండ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 01

చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తక్షణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు . శనివారం రోజున కందాల రంగారెడ్డి భవనంలో చౌటుప్పల్ మండల కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ఈ సమావేశానికి ఎండి జాంగిర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు. కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు,బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసి కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసినారు.గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు



పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని జాంగిర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి దేవేందర్ రెడ్డి,బోదాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, చెరుకు లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు...

## పంచాయతీ అధికారి నిర్లక్ష్యంతో అంధకారంలో లింగంపల్లి గ్రామం.. ప్రజల రక్షణ ఎవరి బాధ్యత?

**"సీసీ కెమెరాలు ఉన్నాయి... కానీ వెలుగు లేదు! చీకట్లో నేరాల పర్వం..**

**ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వీధి దీపాలు వెలగకపోవడం ఆశ్చర్యానికి గురిచే స్తోంది. భద్రతా పరంగా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి.**

వార్త మిర్రర్: నవంబర్ 01 :నవాబుపేట్ :

అంధకారంలో నాలుగో వార్డ్ " పంచాయతీ పాలకులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామం లో నాలుగో వార్డు. వాసులు అంధకారంలో మగ్గుతున్నారు. విద్యుత్ స్తంభాలపై వెలుగు ఇవ్వని వీధి దీపాలు చీకటిలో బిక్కుబిక్కుమని బతుకుతున్నారు. కాలనీవాసులు నిత్యం ప్రాణ భయంతో వణికిపోతున్నారు. అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను పలుమార్లు తీసుకొచ్చినప్పటికి ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. రాత్రిపూట తిరగాలంటే ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక చర్యలు జరిగే ప్రమాదం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజల భద్రతకు సంబంధించి చిన్న సమస్యలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని, అంటున్నారువీధి దీపాలు వెలగక చీకట్లో లింగంపల్లి గ్రామ ప్రజలు సీసీ కెమెరాలు ఉన్నా స్పష్టత లేక భద్రతావ్యవస్థ.దెబ్బతింటుందని గ్రామస్థుల ఆవేదన, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. గ్రామాల్లో రాత్రిపూట వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుబీ గ్రామ భద్రతను మెరుగుపర్చడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వీధి దీపాలు లేక పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో దొంగతనాలు, ఇతర అసాంఘిక చర్యలు జరుగుతున్నాయేమోనన్న భయంతో ప్రజలు జీవిస్తున్నారు. రాత్రిపూట లైట్లు వెలగక రోడ్లపై నడవాలంటే భయంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారుబీ పంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను పలుమార్లు తీసుకువెల్లినా



పరిష్కారం కాలేదని తెలిపారు. వీధి దీపాల నిర్వహణ గ్రామ పంచాయతీల బాధ్యతగా ఉన్నా, కొన్నిచోట్ల నిర్లక్ష్యం కారణంగా పాడైన బల్బులు, విద్యుత్ సరఫరా లోపాలు సకాలంలో సరిచేయడం జరగడం లేదని ప్రజలు అంటున్నారుబీ గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా లైట్లు వెలగకపోవడంతో స్పష్టమైన దృశ్యాలు రికార్డు చేయలేకపోతున్నాయని చెప్పారు. ఇది నేరాల నివారణకు ఆటంకంగా మారుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారుబీ గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను గమనించి, వీధి దీపాలు మరమ్మతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



## మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ నవంబర్ 01( వార్త మిర్రర్ ):నారాయణపురం మండలం సర్వేల్ నుండి చౌటుప్పల్ వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మయంగా మారడం వల్ల మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో పాటు గ్రామంలో దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల ఉండటం వల్ల రద్దీ పెరగడంతో వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అని గ్రామ ప్రజలు చలమల్ల కృష్ణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సానుకూలంగా స్పందించి అత్య అవసరం ఉన్న చోట సర్వేల్ గ్రామం నుండి అల్లందేవి చెరువు గ్రామం వరకు డోజర్ పెట్టీ గుంతల మయంగ మారిన రోడ్డుకు ఇరువైపుల మరమత్తులు చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం శ్రీరామోజు హరికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నర్సింహ్మా, పగిళ్ల శీను, ఎల్లంకి నరసింహ పగిళ్ల కృష్ణ, ఎల్లంకి జంగయ్య, నలరాజు మహేష్ ,వడ్డేపల్లి రాజు, చిలుక రాజు అనిల్, బోయ అనిల్, సుర్గి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ యువనాయకుడి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి, నవంబర్ 1 మిర్రర్ ప్రతినిధి:- హైదరాబాద్‌లో బీజేపీ యువనాయకుడు బోల్గం దివాకర్ గౌడ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన జన్మదినాన్ని పురస్కరించుకుని దివాకర్ గౌడ్, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దివాకర్ గౌడ్‌ను కిషన్ రెడ్డి ఆప్యాయంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. యువత రాజకీయాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో చురుకుగా ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా బోల్గం దివాకర్ గౌడ్ మాట్లాడుతూ "కేంద్ర మంత్రి ఎల్లప్పుడూ యువ నాయకులకు ఇచ్చే ప్రోత్సాహం విశేషం. ఆయన ఆశీర్వాదం, మార్గదర్శకత్వం మాకు ప్రేరణగా నిలుస్తుంది. ప్రజా సేవే మా ధ్యేయం. భవిష్యత్తులో పార్టీ బలపర్చడంలో నా వంతు కృషి చేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువనాయకులు రాజశేఖర్, అరవింద్ గౌడ్, శ్రీకాంత్, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ అభివృద్ధికి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అవసరం : సబితా ఇంద్రారెడ్డి

### ఎనాగార్జున నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాటముచ్చట

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 : జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్‌లోని నాగార్జున నగర్ కాలనీలో అసోసియేషన్ సభ్యులతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సభ్యులు గత రెండు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు.సభలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత సీఎం కె.చంద్రశేఖరరావు పాలనలో హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారని, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను పునరుద్ధరించి, నగర ప్రజలకు 24 గంటల విద్యుత్ సరఫరా మరియు శుభ్రమైన తాగునీటిని అందించారని తెలిపారు.హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అవసరమని పేర్కొన్నారు.అందుకే రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఆమె ప్రజలను కోరారు.



## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని పరామర్శించిన..తీగల కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 : తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్న తన్నీరు హరీష్ రావు ని శనివారం వారి నివాసానికి వెల్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగలకృష్ణా రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, బుచ్చి రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు